
Vaachaspathi
Veda Vidya
www.vaachaspathi.com

# శ్రీవిఘ్నేశ్వర పూజా పుణ్యాహవాచనము

పుణ్యాహ వాచన కార్యక్రమములో తొలుత శ్రీ విఘ్నేశ్వర పూజ సలుపవలెను.

ఓమ్ దేవీం వాచ మజనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవో వదంతి ! సానోమంద్రేష మూర్జం దుహానా ధేనుర్వా గస్మానుప సుష్టు తైతు ! అయం ముహూర్త స్సుముహూర్తోస్తు ॥

శ్లో॥ యశ్శివోనామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా
తయో స్సంస్మరణా త్పుంసాం సర్వతో జయ మంగళమ్.
శుక్లాంబర ధరం విష్ణుమ్ శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే ।
తదేవలగ్నం సుదినమ్ తదేవ తారాబలం చంద్రబలం తదేవ ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి ॥
యత్రయోగీశ్వరః కృష్ణో యత్రపార్థో ధనుర్ధరః
తత్రశ్రీ ర్విజయోభూతి ర్ధ్రువా నీతిర్మతిర్మ మ ॥
స్మృతే సకల కల్యాణ భాజనం యత్రజాయతే
పురుషస్తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్ ॥
సర్వదా సర్వ కార్యేషు నాస్తి తేషామ మంగళమ్
యేషాం హృదిస్థో భగవాన్మంగళాయ తనం హరిః ॥
లాభస్తే షాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః
యేషామిందీవరశ్యామో హృదయస్థో జనార్ధనః॥
ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయోభూయోనమామ్యహమ్ ॥
సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥
శ్రీలక్ష్మీనారాయణాభ్యాం నమః
ఉమామహేశ్వరాభ్యాం నమః
వాణీహిరణ్య గర్భాభ్యాం నమః
శచీ పురందరాభ్యాం నమః
అరుంధతీ వసిష్ఠాభ్యాం నమః

ఇంద్రాగ్ని యమ నిర్బుతి వరుణవాయు కుబేరేశానాది దిక్పాల భ్యోనమః

శ్రీసీతారామాభ్యాం నమః

సర్వేభ్యోమహాజనేభ్యో నమః

అయం ముహూర్త స్సుముహోర్తో అస్తు

ఆచమ్యః

ఓం కేశవాయస్వాహా

ఓం నారాయణాయస్వాహా

ఓం మాధవాయస్వాహా

ఓం గోవిందాయ నమః

ఓం విష్ణవే నమః

ఓం మధుసూదనాయనమః

ఓం త్రివిక్రమాయ నమః

ఓం వామనాయ నమః

ఓం శ్రీధరాయ నమః

ఓం హృషీకేశాయ నమః

ఓం పద్మనాభాయ నమః

ఓం దామోదరాయ నమః

ఓం సఙ్కర్షణాయనమః

ఓం వాసుదేవాయ నమః

ఓం ప్రద్యుమ్నాయనమః

ఓం అనిరుద్ధాయ నమః

ఓం పురుషోత్తమాయ నమః

ఓం అధోక్షజాయ నమః

ఓం నారసింహాయ నమః

ఓం అచ్యుతాయ నమః

ఓం జనార్ధనాయ నమః

ఓం ఉపేంద్రాయ నమః

ఓం హరయే నమః

ఓం శ్రీకృష్ణాయ నమః

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః యేతే భూమి భారకాః

ఏతే షామ విరోధేన బ్రహ్మకర్మ సమారభే !

ప్రాణానాయమ్య

ఓం భూః ! ఓం భువః ! ఓగం సువః ఓం మహః

ఓం జనః ! ఓం తపః ఓగ్ం సత్యమ్

ఓం తత్సవితుర్వరేణ్యమ్ భర్గోదేవస్య ధీమహి

ధియోయోనః ప్రచోదయాత్

ఓం మాపోజ్యోతి రసోమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్ ॥

సంకల్పం !

మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీ మహా విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య ఆద్య బ్రహ్మణః - ద్వితీయ పరార్థే - శ్వేతవరాహ కల్పే - వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే - జంబూద్వీపే - (భారత వర్షే భారత ఖండే - మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య - ప్రదేశే - కృష్ణాగోదావర్యో ర్మధ్యదేశే - (ప్రదేశమును ఏ నదుల మధ్యో చెప్పుకొనవలెను) శోభన (స్వ) గృహే - సమస్త దేవతాగోబ్రాహ్మణ హరి హర గురు చరణ సన్నిధే - అస్మిన్ వర్తమానేన వ్యావహారిక చాంద్రమానేన - సంవత్సరే - ఉత్తర / దక్షిణ ఆయనే - ఋతౌ - మాసే - పక్షే - తిథౌ - వాసరే! శుభనక్షత్రే - శుభయోగే - శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ గోత్రః ------ నామధేయః ధర్మపత్నీ సమేతః శ్రీమతః - గోత్రస్య --- నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య మమోపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య పరమేశ్వర ప్రీత్యర్థం ఆయుష్యాభి వృద్ధ్యర్థం పాణిగ్రహణాఖ్యం కర్మకష్యమాణస్తదం గత్వే నత దాదౌ శుధ్యర్థం శాంత్యర్థ మభ్యుదయార్థం చ మహాజనై స్సహ స్వస్తి పుణ్యాహవాచనం కరిష్యే ॥

ఆదౌ నిర్విఘ్నేన పరి సమాప్యర్థం శ్రీమహాగణపతిపూజాం కరిష్యే ॥

కలశపూజ :

తదంగ కలశారాధనం కరిష్యే కలశం గంధ పుష్పాక్షతై రభ్యర్చ ॥

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః ।

మూలేతత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృగణాస్మృతాః ॥

కు క్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపావసుంధరా ।

ఋగ్వేదో ధయజుర్వేద స్సామవేదోహ్యథర్వణః ।

అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః ।

ఆకల శేషుధావతి పవిత్రే పషిచ్యతే ।

ఉశ్చైర్యజ్ఞేషు వర్ధతే ।

ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వాభూతాన్యాపః

ప్రాణ వా ఆపః పశవ ఆపోన్న మాపోమృతమాపస్స

మ్రాడోపో విరాడాప స్స్వరాడాపశ్ఛందాన్స్వాపో

జ్యోతీంగ్ ష్యాపో యజూంగ్ ష్యా పస్సత్యమాప

స్సర్వాదేవతా ఆపోభూర్భువ స్సువరాప ఓమ్ ।

శ్లో॥ గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేర్యా జలేస్మింత్సన్నిధిం కురు ॥ ఆయాంతు శ్రీమహా గణపతి పూజార్థం మమ దురితక్షయకారకాః । కలశోద కేనపూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య ॥ దేవమాత్మానంచ సంప్రోక్ష్య ॥ ఓమ్ అనునీతే పునరస్మాను చక్షుః పునః ప్రాణ మిహనో ధేహి భోగమ్ । జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంతమనుమతే మృళయాన స్వస్తి ॥ అమృతం వై ప్రాణా అమృత మాపః ప్రాణా నేవ యధాస్థాన ముపహ్వాయతే ॥ స్థిరోభవ । వరదోభవ । సుముఖోభవ ! సుప్రన్నోభవ ! స్థిరాసనంకురు ! ఓం గణానాంత్వా గణపతిగ్ం హవా మహేకవింక వీనా ముపమశ్రవస్తమమ్ జ్యేష్ఠ రాజం బ్రహ్మణాం బ్రహ్మణాస్పత ఆనశ్శృణ న్నూతిభి స్సీదసాదనమ్ ॥ శ్రీమహాగణాధిపతయేనమః ధ్యానం సమర్పయామి ॥ ఆవాహనం సమర్పయామి ॥ సువర్ణ రత్నఖచిత సింహాసనం సమర్పయామి ॥ పాదయోః పాద్యం సమర్పయామి ॥ హస్తయో రర్ఘ్యం సమర్పయామి ॥ ముఖే ఆచమనీయం సమర్పయామి । ఓం ఆపో హిష్ఠా మయోభువః తాన ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । యోవశ్శివ తమోరసః । తస్యభాజ యతేహనః । ఉశతీరివ మాతరః । తస్మా అరంగ మామః । యస్య క్షయాయజిన్వధ । ఆపోజన యధాచనః ॥ శ్రీమహా గణాధిపతయేనమః । శుద్ధోదకస్నానం సమర్పయామి ॥ స్నానాంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ॥ ఓమ్ అభివస్త్రాసువ సనాన్యృ షాభిధేనూ స్సుదుఘాః పూయమానాః । అభిచంద్రా భర్త వేనోహిరణ్యా భ్యశ్వా న్రథీనోదేవ సోమ ॥ శ్రీమహాగణాధి పతయేనమః వస్త్ర యుగ్మం సమర్పయామి ॥ వస్త్రధారణానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్వత్సహజం పురస్తాత్ । ఆయుష్య మగ్రియం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః ॥ శ్రీమహాగణాధి పతయేనమః ॥ యజ్ఞోపవీతం సమర్పయామి ॥ యజ్ఞోపవీత ధారణానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ॥ గంధద్వారాం దురాధర్షాం నిత్య పుష్టాం కరీషిణీమ్ । ఈశ్వరగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥

శ్లో॥ శ్రీగంథం చందనోన్మిశ్రం కర్పూరేణ సుసంయుతం

విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ।

శ్రీ మహాగణాధి పతయేనమః ॥ శ్రీగంధం సమర్పయామి । ఆయనేతే పరాయణే దూర్వారోహంతుపుష్పిణీః । హ్రదాశ్చ పుండరీకామే సముద్రస్యగృహా ఇమే ॥ శ్రీమహాగణాధిపతయే నమః ॥ గంధస్యోపరి అలంకరణార్ధం అక్షతాంత్సమర్పయామి ॥ పుష్పైః పూజయామి ॥

ఓం సుముఖాయనమః

ఓం ఏకదంతాయ నమః

ఓం కపిలాయనమః

ఓం గజకర్ణకాయ నమః

ఓం లంబోదరాయనమః

ఓం వికటాయ నమః

ఓం విఘ్నరాజాయ నమః

ఓం గణాధిపాయ నమః

ఓం ధూమకేతవే నమః

ఓం గణాధ్యక్షాయనమః

ఓంఫాలచంద్రాయనమః

ఓం గజాననాయ నమః

ఓం వక్రతుండాయ నమః

ఓం శూర్పకర్ణాయ నమః

ఓం హేరంబాయ నమః

ఓం స్కందపూర్వజాయ నమః

శ్రీ మహాగణాధిపతయే నమః । షోడశనామ పూజాం సమర్పయామి ॥

శ్లో॥ వనస్పత్యుద్భవైర్దివ్యైర్నానాగంధై స్సు సంయుతః ।
ఆఘ్రేయ స్సర్వ దేవానాం ధూపోయం ప్రతిగుహ్యతామ్
శ్రీ మహాగణాధిపతయే నమః ధూపమాఘ్రా పయామి ॥

శ్లో॥ సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్ని నాయోజితం ప్రియమ్
గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమరాపహ ।
భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే ।
త్రాహిమాం నరకాద్ఘోరా దివ్య జ్యోతిర్నమోస్తుతే ॥
శ్రీమహాగణాధిపతయేనమః దీపం దర్శయామి ॥
ధూప దీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ॥

నైవేద్యం ॥

ఓం భూర్భువస్సువః ॥ ఓం తత్సవితుర్వరేణ్యమ్

భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్ ॥

సత్యం త్వర్తేన పరిషించామి ॥ అమృతమస్తు ॥

అమృతోపస్తరణమసి ॥

శ్లో॥ నైవేద్యం షడ్రసోపేతం ఫల లడ్డుక సంయుతం ।

భక్ష్యభోజ్య సమాయుక్తం ప్రీత్యైతత్ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః ॥ మహానైవేద్యం సమర్పయామి ॥

అమృతాపిధానమసి । ఉత్తరాపోశనం సమర్పయామి ॥

హస్తౌ ప్రక్షాళయామి ॥ పాదౌ ప్రక్షాళయామి ॥ శుద్ధాచమనీయం సమర్పయామి ।

శ్లో॥ పూగీఫలైస్సకర్పూరైర్నాగవల్లీ దళైర్యుతం ।

ముక్తా చూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ।

శ్రీమహాగణాధిపతయేనమః తాంబూలం సమర్పయామి శుద్ధాచమ నీయం సమర్పయామి।

శ్లో ॥ ఘృతవర్తి సహస్రై కర్పూర శకలైస్తథా, నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ ॥

శ్రీమహాగణాధి పతయేనమః నీరాజనం సమర్పయామి ॥

శ్లో॥ సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః ।

లంబోదరశ్చ వికతో విఘ్నరాజో గణాధిపః ।

ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రోగజాననః ।

వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబ స్కంద పూర్వజః ॥

షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి ।

విద్యారంభేవివాహేచ ప్రవేశేనిర్గమే తథా ॥

సంగ్రామే సర్వకార్యేషు విఘ్న స్తస్య నజాయతే ।

శ్రీ మహాగణాధి పతయే నమః ॥ సువర్ణ మంత్ర పుష్పం సమర్పయామి ॥

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ తాని తాని ప్రణశ్యంతి

ప్రదక్షిణ పదేపదే ॥ పాపోహం పాప కర్మాహం పాపాత్మా పాపసంభవః । త్రాహిమాం కృపయాదేవ శరణాగతవత్సల । అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణంమమ । తస్మాత్కారుణ్య భావేన రక్షరక్షగణాధిప । శ్రీమహాగణాధి పతయేనమః । ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి ।

శ్లో॥ విఘ్నేశ్వరాయ వరదాయ గణేశ్వరాయ సర్వేశ్వరాయ శుభదాయ సురేశ్వరాయ । విద్యాధరాయ వికటాయచ వామనాయ భక్త ప్రసన్న వరదాయ నమో నమోస్తు ॥

శ్లో॥ యస్య స్మృత్వాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందేగణాధిపమ్ ।
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప ।
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ।
అనయాధ్యా నావాహనాదిషోడశోపచార పూజయాభగవాన్
త్సర్వాత్మకః శ్రీమహాగణాధిపతి స్సుప్రీతో వరదో భూత్వా ఉత్తరేశుభకర్మణ్యా విఘ్నమస్త్వితి భవం తోబ్రువంతు ॥

ఉత్తరేశుభకర్మణ్యా విఘ్నమస్తు ॥
శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి ॥
యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాస్తాని ధర్మాణి ప్రతమాన్యాసన్
తేహనాకం మహిమానస్సంచంతే యత్రపూర్వేసాధ్యాస్సంతిదేవాః శ్రీమహాగణాధిపతిం యధాస్థానముద్వా సయామి ।

శ్లో॥ వక్రతుండ మహాకాయ సూర్యకోటిసమప్రభ । అవిఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా । శోభనార్థం పునరాగమనాయచ ॥

ఓమ్ తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి
తన్నో ఏకదంష్ట్రాయ దంతిః ప్రచోదయాత్ ఇతి జపం కృత్వా ॥

శ్లో॥ ఆవాహనం నజానామి నజానామి విసర్జనం ॥
పూజాం చైవనజానామి క్షమ్యతాంచ గణాధిప ॥ ఓం తత్సత్

శ్రీవిఘ్నేశ్వర పూజా సమాప్తాః

## స్వస్తి పుణ్యాహవాచనము

శ్లో॥ ద్వాత్రి శదంగుళం దీర్ఘం సమంతాచ్ఛతురశ్రకమ్ ।
లేఖే ద్వేకోణతః కోణే తిరక్కుర్వీత పార్శ్వయోః ।
కోష్ఠానికారయేత్తత్రద్వాత్రిం శత్సంఖ్య కానితు ।
పదవత్పార్శ్వయోస్తత్రపురతో గజతుండవత్ ॥
పశ్చిమేకలశాకారం నిర్మితం బ్రహ్మణాపురా ।
తదేవ స్వస్తికం చేతిప్రవదంతి మహర్షయః ।
తండులై స్సంలిఖేద్భూపన్ ఆదౌతుశుభకర్మణామ్ ॥
తన్మధ్యే స్థాపయే ద్రాశ్యో స్సజలం కలశత్రయమ్ ॥

సౌవర్ణరాజతం వాపి కాంస్యం వారత్న పూరితమ్ ॥
త్రిపాత్రేవిన్యసేత్తత్ర సౌవర్ణే రాజతేపివా ॥
సఫలే కాంస్య పాత్రేవాన్యస్తే తండులపూరితే ।
సువర్ణే పత్ర పుష్పైర్వాపంచరత్నై స్సమన్వితే ॥
పత్నీపుత్రై స్సమాయుక్తో శుభార్థీ బ్రాహ్మణైస్సహ ।
వివాహాంతేషు సర్వేషు గర్భాధానాది కర్మసు ॥
నాందీశ్రాద్ధం సముద్దిశ్య స్వస్తి వాచన
మాచరేత్! స్వస్తి వాచన మంత్రేషు సర్వేషాం వృద్ధికర్మణామ్ ॥

భావము - 2 అంగుళాలు నిడివిగల దీర్ఘచతురశ్రాన్ని గీయాలి. కోణాల దగ్గర రెండు రేఖలు ప్రక్క భాగాల్లో అడ్డంగా గీయాలి. 32 సంఖ్య గల గడులుగా గీయాలి. ప్రక్కన పదములవలె గీయాలి. ముందు ఏనుగుతొండమువలె గీయాలి.

పడమట కలశాకారం గీయాలి. ఇదిపూర్వం బ్రహ్మచే నిర్మించబడింది. దానినే స్వస్తికమని మహర్షులు చెబుతారు. శుభకర్మలకు మొదట భూమిపై బియ్యమందు గీయాలి. వాటి మధ్య నీటితో కూడిన 3 కలశాలు స్థాపించాలి. బంగారు, వెండి, కంచులతో చేసిన కలశాలందు రత్నాలు వేయాలి. పళ్ళు కూడా వేయాలి.

భార్యపుత్రులతో కూడినవాడై శుభాన్ని కోరినవాడు బ్రాహ్మణులతో కూడిన వాడై వివాహాంతమయిన గర్భధానాది కర్మలన్నిటి యందు నాందీశ్రాద్ధాన్ని ఉద్దేశించి స్వస్తివాచనం చేయాలి. అన్ని వృద్ధ కర్మలయందు స్వస్తి వాచనమంత్రముల నుపయోగించేటప్పుడు స్వస్తిక్ చేయాలి.

## స్వస్తి పుణ్యాహవాచనము

పుణ్యాహవాచనం పవిత్రమైన రోజును తెలియబరుస్తుంది. గర్భాధానము మొదలయిన పంచదశకర్మలకు తటాకము మున్నగువాని ప్రతిష్ఠలకు, వ్రతోద్యాపనాదులకు ప్రారంభ సమయమున పుణ్యాహవాచన కర్మ చేయుదురు. పురుడు అశుచి, మైల - ఇత్సాదులు తొలగించుటకు గృహమును, ప్రదేశమును పవిత్రము చేయుటకు పుణ్యాహ వాచనము జరుపబడుచున్నది. ఆశ్వాయన కర్మ విధాయక గృహ్యపరిశిష్టమందు ఈ సూత్రము కనబడుచున్నది. పుణ్యాహ వాచనమని, స్వస్తి పుణ్యాహవాచనము అని మనము ఈ రెండు పేరులను ఉపయోగించుచున్నాము. ఈ మంత్రములు కొన్ని ఋగ్వేదమునందును కొన్ని యజుర్వేదమునందును కొన్ని రెండు వేదములందున్ను ఉన్నవి. శాంతి, పుష్టి, పుణ్యము, భద్రము, స్వస్తి, వృద్ధి, బుద్ధి, క్షేమము, దీర్ఘాయువు, పవిత్రత, శుద్ధత మొదలగు ప్రయోజనములు కలుగవలెనని, ఈ పుణ్యాహ వాచన క్రియలో ప్రార్థించుచున్నారు.

పుణ్యాహవాచనం మంత్రములు, వాటి అర్థము తెలియ గలందులకు వాటి చిన్న తాత్పర్యమును ఇచ్చుచున్నాము.

## పుణ్యాహవాచనం

1. ఓం పుణ్యాహం దీర్ఘమాయురస్తు। (శిరస్యభిమంత్ర్య)

ఈ దినము నాకు సుదినమగు గాక. చిరాయువు అగుగాక. ఈ మాటలతో శిరస్సునందు అభిమంత్రణమును చేసి - శిరమును హస్తముతో స్పృశించి

2. శివా ఆపస్సంతు (కలశేష్వభిమృశ్య)

ఉదకములు మంగళప్రదములగుగాక పుణ్యాహకలశమును స్పృశించాలి.

3. సౌమనస్యమస్తు, హృదయేభి మృశ్య

మంచి మనస్సు అగుగాక అని హృదయమును తాకాలి.

4. అక్షతంచారిష్టం చాస్తు

అవినాశము శుభము అగుగాక.

5. ఓం అర్చత ప్రార్చత ప్రియమేధా సో అర్చత అర్చంతుపుత్రకా ఉతపురన్నధృష్ణ్వర్చత అక్షతాః పాంతు.

ఓ విప్రులారా ! మీరు భగవంతుని కొలవండి. అతిశయముగ పూజించండి. మేధాశక్తి ప్రియమయిన వారలారా ! భగవంతుని సేవించండి. కుమారులారా పూజించెదరుగాక. ఇంకా శత్రువులకు పట్టణము వలె అసాధ్యుడయిన దేవుని పూజించండి. అక్షతలు మిమ్ము రక్షించుగాక.

6. అర్చత ప్రార్చత గంధద్వారాందురాధర్షాం నిత్యపుష్టాంకరీషిణీం ఈశ్వరీగ్ం సర్వభూతానాంతామిహో పహ్వ యేశ్రియమ్ ॥ గంధాఃపాంతు ॥పూజించండి బాగా పూజించండి. పరిమళముచే తెలియదగినదియు, శత్రువులు భయపెట్టలేనట్టియు, ఎల్లప్పుడు ధాన్యము మొదలగువాటితోనిండినదియు, గోవులు మున్నగువానితో గూడినదియు సర్వభూతములకు ఈశ్వరి అయినదియు, ఎల్లరిచే సేవించదగినట్టియు - ఆ భూమి యిచ్చుటికి పిలువబడుచున్నది - గంధములు రక్షించుగాక.

7. ఓం ఆయనేతే పరాయణే దూర్వారోహంతు పుష్పిణీః హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే ॥ అక్షతాఃపాంతు ॥ ఆయుష్యమస్తు ॥ పుష్పాణిపాంతు - సౌమంగల్యంచాస్తు ॥ తాంబూలానిపాంతు - ఐశ్వర్యమస్తు దక్షిణాఃపాంతు - బహుదేయమస్తు ॥ శ్వశ్రేయసమస్తు ॥ ప్రజాపతిః ప్రీయతామ్ ॥ శాంతిరస్తు ॥ యంకృత్వా సర్వవేదయజ్ఞ క్రియాకరణ కర్మారంభాశ్శుభాశ్శోభనాః ప్రవర్తంతే । తమహమోంకార మాదింకృత్వా - భవద్భిరనుజ్ఞాతః పుణ్యం పుణ్యాహం వాచయిష్యే ॥ వాచ్యతామ్ ॥

ఓ దేవా । నీవు వేంచేసి తిర్గి వెళ్లునప్పుడు మా నివాస భూములందు పుష్పములతో దూర్వలు మొలుచుగాక ! ఉదకాధారములును, పద్మములున్ను ఉండుగాక. మా ఈ నివాసములు సముద్రసంబంధమైనవి. సముద్ర ప్రాంత భూములవలె ఎల్లప్పుడును దహించబడనివి అగుగాక. అక్షతలు

రక్షించుగాక. ఆయుషును కలుగుగాక. పుష్పములు రక్షించుగాక. మంగళమగుగాక తాంబూలములు రక్షించుగాక, ఐశ్వర్యము కలుగుగాక ! దక్షిణలు రక్షించుగాక, దానము చేయదగినది అధికముగా ఉండుగాక. ఉత్తరకాల శ్రేయస్సు అగుగాక. బ్రహ్మదేవుడు ప్రీతిపొందునుగాక. శాంతి అగుగాక. ఏ ఓంకారమును ఉచ్చరించిన అన్ని వేదముల యొక్కయు, యజ్ఞముల యొక్కయు, కర్మల యొక్క ప్రారంభములు శుభముగాను మంగళప్రదముగాను జరుగుచున్నవో అట్టి ఓంకారమును ఉచ్చరించుచు - ఓ సభాజనులారా మీ ఆజ్ఞతో పవిత్రమైన పుణ్యాహమంత్రములను నేను చదివించు చున్నాను. (సభ్యులు) అవిచదువబడుగాక !

8. భద్రం కర్ణేభి శ్రృణుయామదేవాః ! భద్రం పశ్యేమాక్ష భిర్యజత్రాః ! స్థిరైరంగైస్తుష్టువాగ్ంసస్తనూభిః ! వ్యశేమ దేవహితంయదాయుః ।

దేవుడిచ్చిన ఆయుస్సును పొందుచున్నాము. కనుక ఓ దేవతలారా! శ్రోత్రములచేత మంగళవాక్యములను వినుచున్నాము. (అవయవముల సామర్థ్యముతో కూడుకున్న) శరీరముతో యాగసమర్థులమై మిమ్ము స్తుతించుచున్న వారలమగుచు ప్రజాపతి ప్రసాదించిన ఆయువునంతయును పొందుదుము.

9. ద్రవిణోదా ద్రవిణ సస్తురస్య ॥ ద్రవిణోదాస్సనరస్యప్రయంసత్ । ద్రవిణోదావీరవతీ మిషం నో । ద్రవిణోదారాసతే దీర్ఘరమాయుః ॥ సవితా పశ్చాతాత్సవితా పురస్తాత్సవితోత్తరాత్తా త్సవితా ధరాత్తాత్ ॥ సవితానస్సువతు సర్వతాతిం సవితానోరాసతాం దీర్ఘమాయుః । నవోనవో భవతి జాయమాన్నోహంకేతు రుషసామేత్యగ్రే । భాగం దేవేభ్యోవిదధాత్యాయ న్ప్రచంద్రమాస్తిరతి దీర్ఘమాయుః ॥

భగవానుడు జంగము రూపమైన ధనమును అనగా గవాశ్వాదికమును ఇచ్చుగాక. గృహక్షేత్రాదికమైన స్థిరరూపమైన ధనమును ఇచ్చుగాక. వీరులగు పుత్రులతోకూడిన అన్నము మా కొరకు ఇచ్చుగాక. దీర్ఘాయుర్దాయమును ఇచ్చుగాక. పడమర, తూర్పు దిశ, ఉత్తర దిశ, దక్షిణ దిశలందున్న సవిత్ర దేవతలు మాకు సమస్త కోరికలను ఇచ్చుదురు. సవితృ దేవతయే మాకు దీర్ఘాయువునిచ్చుగాక. చంద్రుడు కళలయొక్క వృద్ధి క్షయములచేత జన్మించుచున్న వాడగుచు నూతనుడగుచున్నాడు. ఆ చంద్రునికి దీప్తి కారకుడయిన సూర్యభగవానుడు దక్షిణాయనమందును ఉత్తరాయణ మందును గతి భేదముచే నూతనుడగుచున్నాడు. పగటికి చిహ్నమైన ఈ సూర్యుడు ప్రాతఃకాల ప్రారంభమందు ఉదయించుచున్నాడు. దేవతలకు హవిర్భాగము నొసగుచున్నాడు. అట్టి సూర్యుడు ఇచ్చుటికి వచ్చి మాకు దీర్ఘాయువు నొసగుగాక.

10. ఆప ఉదంతు జీవసే దీర్ఘాయుత్వాయ వర్చసే ॥
యస్త్వా హృదాకీరిణా మన్యమానోమర్త్యం మర్త్యో
జోహవీమి ! జాత వేదో యశో అస్మాసుధేహి ప్రజాభి
రగ్నే అమృతత్వమశ్యామ్ । యస్మైత్వగ్ం సుకృతే జాతవేద

ఉలోక మగ్నే కృణవ స్సోన్యనమ్ । అశ్వినగ్ం సపుత్రిణం

వీరవంతం గోమంతగ్ం రయింనశతే స్వస్తి ॥

జీవనమునకై దీర్ఘాయువునకై, బ్రహ్మవర్చస్సుకై ఉదకములు మమ్ములను తడుపుగాక. ఓ దేవా ! మానవుడవైన నేను స్తుతించు మనస్సుచేత నిన్ను నాశనము లేని వానినిగా తలుస్తూ పిలుచుచున్నాను. (స్వభావము) కనుక మాయందు సంతాన కీర్తి నుంచుము సంతానము కలుగ జేయుము. నీ అనుగ్రహముచే దేవత్వమును (మరణరాహిత్యమును) పొందెదము. జగత్తునెరిగిన భగవంతుడా - నీవు మంచి కర్మలు చేసిన జనులకు సుఖకరమైన స్థానమును ఒసగుచున్నావు. కనుకనే మంచి కర్మలు చేసిన జనులు అశ్వములు, పుత్రులు, వీరులు, గోవులు కలిగినట్టి ధనమును లెస్సగాపొందుచున్నారు.

11. సంత్వాసించామి యజుషా ప్రజా మాయుర్ధనంచ ॥ దక్షిణ కలశమాదాయ । ప్రాక్కలశే కించిత్కించి దుదకంనినయతి । దీర్ఘమాయురస్తు - మనస్సమాధీయతామ్ ॥ సమాహితమనస స్స్మః । ప్రసీంతు భవంతః । ప్రసన్నాస్స్మః.

ఓ ఉదకమా ! నిన్ను యజుస్సు చేత ( ఈ మంత్రముచేత) పాత్ర యందు స్రవింప జేయుచున్నాను. యజమానునికి సంతానమును, ఆయుర్ధనములను కలుగజేయుచున్నాను. (ఈ మంత్రముచేత కుడిభాగమందుండు కలశమును స్వీకరించి తూర్పు కలశయందు కొంచెముగా ఉదకము నుంచవలెను. దీర్ఘాయుస్సు అగుగాక. మనస్సు స్థిరముగా నుండుగాక. మా మనస్సు ఏకాగ్రముగా నున్నది. మీరు ప్రసన్నులగుదురుగాక. మేము ప్రసన్నులమగుచున్నాము.

12. శాంతిరస్తు ॥ పుష్టిరస్తు । తుష్టిరస్తు । వృద్ధిరస్తు ॥ అవిఘ్నమస్తు । ఆయుష్యమస్తు । స్వస్తి శివం కర్మాస్తు । కర్మ సమృద్ధిరస్తు । పుత్ర సమృద్ధిరస్తు । వేద సమృద్ధిరస్తు । శాస్త్ర సమృద్ధిరస్తు । ధనధాన్య సమృద్ధిరస్తు । ఇష్ట సంపదస్తు । ఈశాన్యాం బహిర్దేశే అనిష్టనిరసనమస్తు । కలశయో రీశాన్యదేశే ఉదకంసించేత్। యత్పాపం తత్ప్రతిహతమస్తు । యచ్ఛ్రేయస్తదస్తు॥

శాంతి అగుగాక ! పోషణమగుగాక । సంతోషమగుగాక । వృద్ధియగుగాక। విఘ్నము లేకపోవుగాక । మంచి మంగళకరమైన కర్మ అగుగాక. కర్మవృద్ధి అగుగాక । పుత్రవృద్ధి వేదవృద్ధి, శాస్త్రవృద్ధి, ధనధాన్య ముల ఇష్ట సంపదకలుగుగాక । ఈశాన్యమున । బయట ప్రదేశమునందు అశుభ నివృత్తి అగుగాక ! కలశములకు ఈశాన్యదిక్కునందు ఉదకము నుంచవలసినది. పాపము కొట్టబడుగాక ! శ్రేయస్సుకలుగుగాక !

13. శుక్రాంగారక బుధబృహస్పతి శనైశ్చరరాహుకేతు సోమసహితాదిత్య పురోగా స్సర్వేగ్రహాః ప్రీయంతామ్ । తిథికరణ ముహూర్త జన్మనక్షత్ర దిగ్దేవతాః ప్రీయంతాం। నైర్ ఋతిదేశేసించేత్ !

శుక్రుడు, అంగారకుడు (కుజుడు) బుధుడు, గురుడు, శని, రాహువు, కేతువు, చంద్రుడు వీరితో కూడిన సూర్యుడు అనగానవ గ్రహములు తృప్తి నొందుదురు గాక ! ప్రతిపత్తు మొదలగు తిథులును, బవ - బాలవ మొదలగు కరణములును, రెండు గడియలు ప్రమాణముగల ముహూర్తములును, జననకాల

నక్షత్రములును దిక్కులకు దేవతలైన ఇంద్రుడు మొదలగు దేవతలును సంతృప్తి నొందుదురుగాక ! నైఋతి దిశయందు ఉదకము నుంచవలెను.

14. శామ్యంతు ఘోరాణి । శామ్యంతు పాపాని । శామ్యంతు ఈతయః ॥ శుభానివర్ధంతాం శివాఋతవస్సంతు । శివా ఓషధయస్సంతు । శివా వనస్పత యస్సంతు । అహోరాత్రే శివేస్యాతాం । ఉత్తరే శుభ కర్మణ్య విఘ్నమస్తు ॥ ఉత్తరోత్తరం మహాభివృద్ధిరస్తు । ఉత్తరోత్తరా శ్శుభాః క్రియాస్సంపద్యంతామ్ ॥

అగ్నిపురోగా విశ్వదేవాశ్చ ప్రీయంతాం । మాహేశ్వరీ పురోగా మాతరః ప్రీయంతాం । ఇంద్రపురోగా మరుద్గణాః ప్రీయంతాం। వసిష్ఠ పురోగా ఋషిగణాః ప్రీయంతాం । శ్రీవిష్ణు పురోగా స్సర్వేదేవాశ్చ ప్రీయంతాం । ఆదిత్య పురోగా స్సర్వేగ్రహాశ్చ ప్రీయంతాం ॥ ఋషయశ్ఛందాగ్ స్యాచార్యావేదా యజ్ఞాదక్షిణాశ్చ ప్రీయంతాం ॥ బ్రహ్మాచ బ్రాహ్మణాశ్చ ప్రీయంతాం । బ్రహ్మ విష్ణు మహేశ్వరాశ్చ ప్రీయంతాం ॥ శ్రద్ధా మేధే ప్రియేతాం ప్రీయతాం భగవాన్నారాయణః । ప్రీయతాం భగవాన్పర్జన్యః। ప్రీయతాం భగవాంత్స్వామీ మహాసేనః । ప్రీయతాంభగవాన్పితామహః । ప్రీయతాం భగవాన్ప్రపితామహః ॥

భయానక కార్యములు శమించుగాక । పాపములు, అతివృష్టి మొదలగు ఈతిబాధలు శమించుగాక, శుభములు పెంపొందుగాక ! వసంతము మొదలగు ఋతువులు మంగళకరములుగా భాసించుగాక । లతలు, వృక్షములు, అహోరాత్రములు మంగళకరములగుగాక జరిపెడు కార్యమందు విఘ్నములు లేకపోవుగాక. మున్ముందు ఇతోధిక అభివృద్ధియగుగాక ! భావికాలమున శుభకార్యములు కల్గుగాక.

అగ్నిమున్నగు విశ్వే దేవతలు తృప్తి నొందురుగాక. మాహేశ్వరి మొదలయిన మాతృగణములు తృప్తిపొందుదురుగాక. ఇంద్రుడు మొదలగు మరుత్తులు, వసిష్ఠుడు మున్నగు ఋషిగణములు తృప్తి నొందుదురుగాక ! ఋషులు, ఛందస్సులు, ఆచార్యులు, వేదములు, యజ్ఞములు, దక్షిణలు తృప్తి నొందుదురుగాక । పరబ్రహ్మము, బ్రాహ్మణులు తృప్తి నొందుదురుగాక। బ్రహ్మవిష్ణుమహేశ్వరులు తృప్తి నొందుదురుగాక । ఆస్తిక్యబుద్ధి, ధారణశక్తి తృప్తినొందునుగాక । భగవానుడగు నారాయణుడు సంతృప్తినొందుగాక । భగవంతుడయిన పర్జన్యుడు భగవంతుడగు కుమారస్వామి తృప్తినొందుదురు గాక. తాత (తండ్రి తండ్రి) , ముత్తాత (తండ్రి తాత) తృప్తి నొందెదరుగాక.

15. సత్యా ఏతా ఆశిషస్సంతు ।

పుణ్యాహకాలా వాచ్యంతాం ॥

ఉద్గా త్యేశకునే సావనుగాయసి । బ్రహ్మపుత్ర ఇవసవనేషు శగ్ంససి । వృషేవ వాజీశిశుమతీ రపీత్యా సర్వతో న శ్శకునే భద్రమావద । విశ్వతోనశ్శకునే పుణ్యమావద ॥ యాజ్యయా యజతి ప్రత్తిర్త్వై యాజ్యా పుణ్యైవ లక్ష్మీః పుణ్యామేవ తం లక్ష్మీం సంభావయతి । పుణ్యాం లక్ష్మీం సంస్కురుతే ॥

ఆశీర్వచనములు సత్యములగుగాక ।

పుణ్యాహ కాలములు చెప్పబడుగాక ।

ఓకపింజల పక్షీ । ఉద్గాతయను ఋత్విజునివలె సామమును గానము చేయుచున్నావు. యజ్ఞములందు బ్రాహ్మణాచ్ఛంసి అనుఋత్విజునివలె పలుకుచున్నావు. ఆడు గుఱ్ఱమును పొందిన పురుషాశ్వమువలె ఓ పక్షీ మాకు అంతటను మంగళవాక్యమును బాగుగా పలుకుము. ఓ పక్షీ ! మాకు అంతటను పుణ్య వాక్యమును బాగుగా పలుకుము. యాజ్య యను మంత్రమును హోత ఉచ్చరించుచున్నాడు. పుణ్యమైన, సంపత్కరమైన యాజ్య కనుక అతనికి (యజమానికి) మహాపుణ్యమైన లక్ష్మిని ఇచ్చుచున్నాడు. లక్ష్మిని పొందించు చున్నాడు.

16. యత్పుణ్యం నక్షత్రమ్ । తద్బట్కుర్వీతో పవ్యుషమ్ । యదావై సూర్య ఉదేతి । అథనక్షత్రం నైతి । యావతి తత్ర సూర్యోగచ్ఛేత్ । యత్ర జఘన్యం పశ్యేత్ । తావతి కుర్వీతయత్కారీ స్యాత్ । పుణ్యాహ ఏవంకురుతే ॥ ఓం తాని వా ఏతాని యమన క్షత్రాణి । యాన్యే వదేవ నక్షత్రాణి । తేషు కుర్వీతయత్కారీ స్యాత్ । పుణ్యాహ ఏవకురుతే ।

సూర్యోదయమైన తర్వాత నక్షత్రము కనిపించదు కనుక ఉషఃకాలమందే యజమానునికి, చేయు కర్మకు ఏ నక్షత్రము పుణ్యమయినదో ఆ నక్షత్ర స్థానము సూర్యోదయ ప్రదేశానికి పై భాగములో ఉండడం గమనించాలి. ఆ స్థానము క్రింద సమీపానికి సూర్యుడు ఎప్పుడు వచ్చునో, ఆ కాలమందే కర్మ చేయవలెను. అట్లు గావించిన పుణ్యదినమందు చేసినవాడగును. అనురాధనుండి భరణివరకు ( 13 నక్షత్రములు) యముని నక్షత్రములు. దేవ నక్షత్రములలో (కృత్తిక నుండి విశాఖ వరకు 14 నక్షత్రములు) యజమానుడు కర్మను చేయవలెను. ఆ కర్మను అట్ల చేసిన పుణ్యదినమందు చేసినట్లుగును.

17. ఓం పుణ్యాహం భవంతో బ్రువంతు । ఓం పుణ్యాహం ।

సభ్యులారా ! మీరు ఈ దినము పుణ్యమని నుడివెదరుగాక ! (సభ్యులు) పుణ్యాహము అగుగాక !

18. ఏవంత్రిః ॥ స్వస్తయే వాయుముపబ్రవామ హైసోమమ్ ॥ స్వస్తి భువనస్యయసతిః బృహస్పతిగ్ం సర్వ గణాంగ్స్వస్తయే । స్వస్తయ ఆదిత్యాసో భవంతు నః । ॥ ఆదిత్య ఉదయనీయః । పథ్యయైవేత స్వస్త్యాప్రయంతి...... పథ్యా స్వస్తి మభ్యుదయంతి... స్వస్త్యై వేతః ప్రయంతి.... స్వస్త్యుద్యంతి..... స్వస్త్యుద్యంతి..... స్వస్తిన ఇంద్రో వృద్ధ శ్రవాః । స్వస్తినః పూషా విశ్వవేదాః । స్వస్తినస్తార్క్ష్యో అరిష్ట నేమిః। స్వస్తినో బృహస్పతి ర్దధాతు ॥ అష్టౌదేవావసవ స్సోమ్యాసః । చతస్రోదేవీరజరాశ్రవిష్ఠాః । తేయజ్ఞం పాంతు రజసః పరస్తాత్ । సంవత్సరీణ మృతగ్గ్స్వస్తి ॥మహ్యం సహకుటుంబాయ శుద్ధి వృద్ధ్యభ్యుదయ కర్మణే మహాజనాన్నమస్కుర్వాణా యాశీర్వచన మపేక్షమాణ యాయుష్మతే స్వస్తి భవంతో బ్రువంతు ॥ ఆయుష్మతే స్వస్తి ॥ ఏవంత్రిః ॥ ఓగ్ స్వస్తి భవంతో బ్రువంతు ॥ ఓగ్స్వస్తి ॥ ఏవంత్రిః

ఇట్లు ముమ్మారు చెప్పవలయును.

వాయువును మా యొక్క క్షేమము కొఱకు పిలుచుచున్నాము. సోముడు లోకపాలకుడు కనుక సోముని గూడ క్షేమముకై పిలుచుచున్నాము. సర్వదేవ గణములతో నున్న బృహస్పతినిన్ని క్షేమమునకై

పిలుచుచున్నాము. అదితిపుత్రులైన దేవతలు మా క్షేమముకొఱకు అగుదురు గాక ! ఉదయ నీ యేష్టి అదితి దేవతగా గలది. ఈ ఉదయనీయేష్టి పథ్యాస్వస్తియను పేరుగల దేవతతో ప్రారంభించుచున్నారు. పథ్యాస్వస్తి దేవతను చివరను చేయుచున్నారు. ఈ యుదయనీయేష్టివలన స్వస్తిని పొందుచున్నారు.

వృద్ధులు ఎప్పుడూ చెప్పుచున్న ఇంద్రుడు మాకు క్షేమము కలుగచేయుగాక । సర్వము తెలిసిన పోషకుడైన దేవుడు మాకు క్షేమమును కలుగజేయుగాక. అప్రతిహతమగు ఆయుధముగల గరుత్మంతుడు మాకు క్షేమము కలుగజేయుగాక బృహస్పతి మాకు క్షేమము చేయుగాక।

సుందరమూర్తి మంతులైనవారు, వసువులను పేర్లుగలవారుఅగు ఎనిమిదిమంది దేవతలున్ను ముసలితనములేని నలుగురు ధనిష్ఠా నక్షత్రదేవతలు, ఇతర లోకములలోనున్న వసుదేవతలున్ను మా యజ్ఞమును సంరక్షించెదరుగాక. అందువలన సంవత్సర దేవతా సంబంధమైన స్వర్గలోకమును క్షేమముగా పొందుదుము.

జాయాపుత్రాదులతో కూడిన , పవిత్రతకు, వృద్ధికి, నూతన శుభప్రాప్తికి హేతువైనకర్మకొఱకు పెద్దలకు నమస్కరించుచున్న ఆశీర్వచనము కోరుచున్న, ఆయుష్మంతుడనైన నా కొరకు ఓసభ్యులారా! మీరు శుభమును పలుకుడు. (సభ్యులు) దీర్ఘాయుష్యముతో యజమానునికి శుభముగుగాక.

ఇట్లు ముమ్మారు చెప్పవలయును.

అప్పుడు యజమాని - ఓసభ్యులారా మీ ఆశీర్వచనమును స్వీకరించినాను. మరల మీరు శుభములు పలుకుడు. (సభ్యులు) మీకుశుభము అగుగాక. ఇట్లు ముమ్మారు చెప్పవలయును.

19. ఋధ్యా మస్తోమం । సనుయామవాజమానోమంత్రగ్ం సరథే హోపయాతం । యశోన పక్వం మధు గోష్వంతరా భూతాంశో అశ్వినోః కామమప్రాః ॥ సర్వామృద్ధి మృధ్నుయామితితంవై తేజసైవపురస్తాత్పర్యభవ చ్ఛందోభిర్మధతోక్షరైరు పరిష్టాద్గాయత్ర్యా సర్వతోద్వాదశాహం పరిభూయాత్స ర్వామృద్ధి మార్ధ్నో త్సర్వామృద్ధి మృధ్నోతియ ఏవం వేద । ఋధ్యాస్మహ హ్వైర్నమసోపసద్య । మిత్రం దేవం మిత్రధేయంనో అస్తు ।
అనూరాధాన్ హవిషావర్ధయంతః ॥ శతం జీవేమశరదస్సవీరాః ॥ త్రీణి త్రీణివై దేవానామృద్ధాని । త్రీణి ఛందాగ్ంసిత్రీణిసవనాని । త్రయ ఇమే లోకాఃర్య ఋధ్యా। మేవతద్వీర్య ఏషులోకేషుప్రతితిష్ఠతి ॥

ఓ అశ్వినీ దేవతలారా ! మిమ్ములను అధికముగా స్తుతించెదము. మీకు హవిస్సు నొసగెదము. మేము స్తుతి చేయుచోటుకు మీరలిద్దరు రథము నధిష్ఠించిరండి. హవిస్సులను, గోసంబంధమైన కాచిన మధురమైన క్షీరమును, నెయ్యి మొదలగువాని కీర్తినివలె నపేక్షించిరండి. ఈ ప్రకారము - భూతాంశుడను ఋషి అశ్వినీదేవతల కాంక్షను సంపూర్తి చేసెను. ప్రజాపతి గాయత్రి చేత ద్వాదశాహక్రతువును అంతటను వ్యాపించి సమస్తమైన సమృద్ధినిపొందకోరి ఎట్లు సిద్ధించునని తపస్సుచేసెను. ఆద్వాదశాహ క్రతువు పూర్వభాగమందు తేజోరూపముతోను మధ్యభాగమందు ఛందోరూపముతోను, పై భాగమందు అక్షర రూపముతో ను గాయత్రి

వ్యాపించెను. ఈ గాయత్రిచేత ద్వాదశాహమును అంతటను వ్యాపించి సమస్తమయిన సమృద్ధిని పొందెదను. ఈ ప్రకారము తెలిసికొనువాడు సమస్త సమృద్ధిని పొందును.

మిత్రుడను పేరుతో నున్న దేవుని మేము నమస్కారము చేతను, హవిస్సులతోను సేవించి సమృద్ధిగలవారమగుచున్నాము. మిత్రదేవుని చేత సంపాదించదగిన శ్రేయస్సు మాకగుగాక । అనురాధా నక్షత్ర దేవతలను హవిస్సుచేత వృద్ధి నొందించుచు వీరులగు పుత్రాదులతో నూరు సంవత్సరములు జీవించెదము.

దేవతలకు మూడేసి వస్తువులు సమృద్ధి కరములైనవి. అవి - గాయత్రి, త్రిష్టుప్, జగతి అను మూడుఛందస్సులున్ను ప్రాత స్సవన, మాధ్యందిన సవన, తృతీయ సవనములగు మూడుసవనములున్ను స్వర్గ , మర్త్య, పాతాళ లోకములున్ను. మూడు శ్వేత రేఖలుగల శలీ మృగ తీక్ష్ణాగ్రముగల రోమములచేత వపనముచేయదగినకేశములను విభాజించి జనులు సమృద్ధినందును, పరాక్రమమునందును, ఈమూడు లోకములందు ప్రతిష్ఠ గలవారగుచున్నారు.

20 వామ దక్షిణ హస్తాభ్యాం దక్షిణోత్తర కలశౌయుగపద్గృహీత్వా । ఋద్ధింభవంతో బ్రువంతు ఋధ్యతామ్ । ఋద్ధిస్సమృద్ధిః । ఏవంత్రిః ముఖసమముద్ధృత్య ॥ స్వస్తిపుణ్యాహ సమృద్ధిరస్తు । వర్షశత సంపూర్ణమస్తు । గోత్రాభివృద్ధిరస్తు । శాంతిః పుష్టి స్తుష్టిశ్చాస్తు ॥ శుభగ్ం శుభమస్తు ॥ పునరపి గోబ్రాహ్మణేభ్య శ్శుభం భవతు। సర్వసంపదస్తు । కర్మాంగదేవతాః ప్రీయతాం । (ఇత్యుదకంనిక్షిప్య)

ఎడమచేతితోను, కుడిచేతితోను దక్షిణ ఉత్తర భాగముల నున్న కలశములను ఒక్కమారుగా తీసికొని - ఓసభ్యులారా మీరు సమృద్ధికరములైనవాక్యములనుపలుకుడు. (సభ్యుల ప్రతివచనములు) వృద్ధియు, సమృద్ధియు, అభివృద్ధియును అగుగాక. (అని మూడు సారులు యజమాని సభ్యులు పలుకవలెను). కలశముల రెంటిని ముఖముతో సమానముగా ఎత్తి - క్షేమముగా పుణ్యాహకర్మకు సమృద్ధి అగుగాక. ఆయుస్సు నూరుసంవత్సరములతో పూర్ణమైనది అగుగాక. వంశాభివృద్ధి అగుగాక శాంతి, పోషణము సంతుష్టి అగుగాక. మిక్కిలి శుభమగునుగాక । మరియు గోవులకు, బ్రాహ్మణులకు శుభమగుగాక । సమస్త సంపత్తులును కలుగుగాక. కర్మాంగ దేవతలు ప్రీతిని పొందుదురుగాక అని నీటిని చేతిలో పోసుకుని విడువవలెను.

21. శుచీవోహవ్యా మరుతశ్శుచీనాగ్ం శుచిగ్ం హినోమ్యధ్వరగ్ం శుచిభ్యః । ఋతేన సత్యమృత సాప ఆయన్ఛుచి జన్మానశ్శుచ యః పావకాః. అగ్నిశ్శుచివ్రత తమశ్శుచిర్విప్రశ్శుచికవిః । శుచీరోచత ఆహుతః । ఉదగ్నేశుచయస్తవశుక్రా భ్రాజంత ఈరతే । తవజ్యోతిగ్ష్య ర్చయః ॥ ఏతోన్వింద్రంస్తవామ శుద్ధం శుద్ధేన సామ్నా । శుద్ధైరుక్థైర్వా వృధ్వాం సంమ్ । శుద్ధ ఆశీర్వాన్మమత్తు । ఇంద్రశుద్ధోన ఆగహి । శుద్ధ శుద్ధాభిరూతిభిః । శుద్ధోరయిం నిధారయ । శుద్ధోమమద్ధిసోమ్యః ॥ ఇంద్రశుద్ధో హినోరయిమ్ । శుద్ధోరత్నానిదాశుషే । శుద్ధోవృత్రాణి జిఘ్నసే । శుద్ధోవాజం సిషాససి ।

ఓ మరుత్తులారా వాయువులారా పవిత్రులైన మీకు శుచియైన హవిస్సులను కలుగ జేయుచున్నాను. శుద్ధమైన వాయువుల కొఱకు పవిత్రమైనట్టియు అహింసాయుతమగు కర్మను సంపాదించుచున్నాను. యజ్ఞ

నిర్వాహకులు పవిత్రజన్మ కలవారు, పవిత్రసంచారులు, ఇతరులను పవిత్రము చేయువారును అగు వాయువులును యజ్ఞము చేత సత్యరూపఫలమును పొందించబడిరి. తానుచేయు పని మిక్కిలి శుచిగా, శుద్ధుడైన మేధావిగా, కవిగాను అగ్ని శుచియైన వాడగుచు అభిముఖముగా ఆహుతులను పొంది ప్రకాశించుచున్నాను. ఓ అగ్నీ నీయొక్క కిరణములు పరిశుద్ధములై ఊర్ధ్వముగా ప్రకాశించుచు వెడలుచున్నవి. పూజచేయువారు నీ తేజస్సులను పొందుచున్నారు. ఓ మునులారా ! మీరు శీఘ్రముగ ఇంద్రుని పొందుడు. శుద్ధి కారణమైన సామముచేతను, శుచిహేతువులైన శస్త్రములచేతనున్ను ఋక్సమాదా యమాచేర శుద్ధుడైన యింద్రుని స్తుతించెదము. వృద్ధి నొందుచున్న ఇంద్రుని, ఆజ్యము, క్షీరము మొదలగువాటితోసంబంధముగల సోమము సంతోషపెట్టుగాక. ఓ ఇంద్రుడా ! నీవు సామముచేతను ఋక్కులచేతను పరిశుద్ధడవగుచు మాకైరమ్ము. పరిశుద్ధుడవైన నీవు మా యందు ధనము నుంచుము. నీవుసోమరసమును సంతృప్తుడవగుచు సంతోషింపుము.

ఓ ఇంద్రుడా ! నీవు పవిత్రుడవగుచు మా కొఱకు ధనమునిమ్ము. శుద్ధుడవగుచు హవిస్సును ఇచ్చినవాని కొఱకు రమణీయవస్తువులను ఇమ్ము. వర్షమునకు ప్రతి బంధకులయిన శత్రువులను చంపుము. శుద్ధుడవైన నీవు మా కొఱకు అన్నమును ఇచ్చుటకు కోరుచున్నావు.

22. బ్రాహ్మణేష్వమృతగ్ం హితమ్ । యేనదేవాః పవిత్రేణ । ఆత్మానం పునతే సదా । తేనసహస్రధారేణ । పావమాన్యః పునంతుమా । ప్రాజాపత్యం పవిత్రమ్। శతోద్యామగ్ం హిరణ్మయమ్ । తేనబ్రహ్మ విదోవయమ్ । పూతం బ్రహ్మపునీమహే ఇంద్ర స్సునీతీ సహ మా పునాతు. సోమ స్స్వస్త్యా వరుణచ్యామీయ మోరాజా ప్రమృణాభిః పునాతుమా । జాత వేదామోర్జయన్త్యాపునాతు ॥ ( ఇతి మార్జనంకృత్వా).

బ్రాహ్మణులయందు శాశ్వతమైన ఫలము సంపాదించబడినదగుగాక। దేవతలు ఏ పవిత్రముచే తమ దేహములను ఎల్లప్పుడును పవిత్రతనొందించు కొనిరో - వేయిధారలుగల ఆ పవిత్రము చేత పవమాన ఋక్కులు మమ్ము పవిత్రుల చేయుగాక । ప్రజాపతి పవిత్రమునూరు సూత్రములు గలిగినట్టిదియు, పాపమును, నివృత్తి చేయునట్టిది. ఆ పవిత్రము చేత వేదార్థజ్ఞానముగల మేము గొప్పదైన పరిశుద్ధమైన కర్మను పవిత్రము చేయుచున్నాము. ఇంద్రుడు మంచిని కలిగించు దేవతలతోకూడ నన్ను పవిత్రుని జేయుగాక ! వరుణుడు అనుకూలురాలైన దేవతతోగూడ నన్ను పవిత్రునిగా జేయుగాక । యమధర్మరాజు మిక్కిలి మరణమును కలుగజేసే దేవతతోగూడ నన్ను పవిత్రునిగా నొనరించుగాక. అగ్నిరసమును కలుగజేసే దేవతతో కూడానన్ను పవిత్రుని జేయుగాక !

23. ప్రాచ్యాందిశి దేవా ఋత్విజోమార్జయంతామ్ ॥ దక్షిణాయాందిశి మాసాః పితరోమార్జయంతామ్ । ప్రతీచ్యాందిశి గృహాః పశవో మార్జయంతామ్ । ఉదీచ్యాందిశ్యాప ఓషధయో వనస్పతయో మార్జయంతామ్ । ఊర్ధ్వాయాందిశి యజ్ఞస్సంవత్సరో యజ్ఞపతి ర్మార్జయంతామ్ ॥ ఏతేభ్యో బ్రాహ్మణేభ్యోనానా గోత్రేభ్యో

నానానామభ్యః శ్రీ లక్ష్మీ నారాయణోమామహేశ్వరాదిత్యాది నవగ్రహ ప్రీత్యర్థం స్వస్తి పుణ్యాహవాచన మంత్రజప దక్షిణాం మనసోత్సాహ పరిమిత హిరణ్యం తుభ్య మహం సంప్రదదేనమమ॥

ఋత్విక్స్వరూపులైన దేవతలు తూర్పుదిక్కు నందునన్ను పవిత్రునొనరించుదురు గాక ! మాసాభిమానులైన పితృదేవతలు దక్షిణదిక్కున నన్ను పవిత్రుని చేయుదురుగాక ! గృహములయొక్కయు పశువులయొక్కయు అభిమాన దేవతలు పడమర దిక్కునందు నన్ను పవిత్రునిగా చేయుదురుగాక ! ఉత్తరదిశయందు ఉదకముయొక్కయు ఓషధులయొక్క వృక్షముల యొక్క అభిమాన దేవతలు నన్ను పవిత్రుని చేయుదురుగాక. యజ్ఞము యొక్కయు, సంవత్సరము యొక్కయు అభిమానదేవతలు నన్ను ఊర్ధ్వదిశయందు పవిత్రుని చేయుదురుగాక.

పెక్కు గోత్రములు, నామములుగల లక్ష్మి, విష్ణువు, పార్వతి, మహేశ్వరుడు, నవగ్రహములు స్వరూపముగ ఈ బ్రాహ్మణులకు నామనస్సంతోషమునకై తగిన పుణ్యాహవాచన కర్మయందున్న మంత్రముల జపము నిమిత్తము దక్షిణ ఇచ్చుచున్నాను. ఈ దక్షిణ నాకు గాదు.

24. వాస్తోష్పతే ప్రతిజానీ హ్యస్మాన్త్స్వా వేశో అనమీవో భవానః । యత్వే మహేప్రతితన్నో జుషస్వశంన ఏధి ద్విపదేశం చతుష్పదే । వాస్తోష్పతే శగ్మయాసగ్ం స దాతే సక్షీమహిరణ్మయాగాతుమత్యా । ఆవః క్షేమ ఉతయోగేవరంనో యూయం పాత స్వస్తిభి స్సదానః అమీవహా వాస్తోష్పతే విశ్వారూపాణ్యా విశన్ త్సఖాసుశేవ ఏధినః ।శుభగ్ం శుభమ్ ॥

ఓ గృహపాలక గార్హపత్యాగ్నీ । మేము వేరొక స్థలమునకు వెడలుచున్నవారిగా తెలిసికొని - మమ్ము సుఖముగా ప్రవేశ పెట్టువానిగా రోగనివారణ చేయువానిగా అగుము. నిన్ను ఏకార్యమును కోరుచున్నామో దానిని మాకు సాధించుము. మా మనుష్యుల కొఱకు సుఖకరుడవగుము. పశువులకు సుఖకరుడవగుము.

ఓ గృహపాలకుడవైన గార్హపత్యాగ్నీ. సుఖమైన, రమణీయమగు, జ్ఞానవంతమైన నీ సంబంధమైన సభతో మేముకలుసుకొనుచున్నాము. అందుకని నీ సంబంధులమగుచున్నాము. మా క్షేమము నిమిత్తమై మా యోగము నిమిత్త మై చక్కగా నీవు రక్షించుము. క్షేమమును లాభమును కలుగజేయుము. ఓ అగ్నులారా ! మీరు మమ్ములను ఎల్లప్పుడు శ్రేయస్సులతో రక్షించండి. ఓ అగ్నీ ! రోగనివారకుడువుగా సమస్తమైన రూపములను పొందుచు మిత్రుడవగు నీవు మాకు సుఖకరుడవగుము.

25. స్త్యయనంతార్క్ష్య మరిష్టనేమిర్ మహాద్భూతం వాయసం దేవతానామ్। అసురఘ్న మింద్ర సఖంసమత్సుబృహద్యశోనావమివారు హేమ । అగ్ంహోముచ మాంగిరసంగయంచ స్వస్తా - త్రేయం మనసాచ తార్క్ష్యమ్ ॥ ప్రయత పాణిశ్శరణం ప్రపద్యే స్వస్తి సంబాధేష్వ భయం నోఅస్తు ।శుభగ్ం శుభమ్ ॥ ఓం తత్సత్ ॥

శుభములకు స్థానమై, తృక్షునికి పుత్రుడవై, గొప్పవాడవై - దేవతలకు పక్షిరూపుడగునట్టి, యుద్ధమునందు రాక్షసులను చంపినట్టి - ఇంద్రునికి మిత్రుడైన అరిష్టనేమి యనుపేరుగల ఋషిని సేవించుచున్నాము. గొప్పదైన కీర్తిని (ఓడనువలె అధిష్ఠించుచున్నాము) పొందుచున్నాము.

# Contact

## USA Address Info


Vaachaspathi Veda Vidya
450 Albany,Shaker Road-Loudonville ,
12211 New York USA
Telephone: 518-867-6720
E-mail: info@vaachaspathi.com


## INDIA Address Info


Vaachaspathi Veda Vidya
Vavilala Srinivasa Sharma (Avadhani)
18-4-111/1 , Sagaraveedhi,
LakshmiNagar, Godavarikhani,
Karimnagar, Telangana, India

94 404 82 431
98 484 85 890




www.vaachaspathi.com